జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
బుధవారం | 19 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4




### త్రాగునీటి సమస్య తలెత్తకుండా
## చర్యలు చేపట్టాలి



2

### ఆదిలాబాద్ జిల్లాలో హోరాహోరీగా
# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### ఆత్మ విశ్వాసం లో బిజెపి
### దూసుకుపోతున్న కాంగ్రెస్





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి)**
ఎమ్మెల్సీ ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొలది ఆదిలాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్ర చారం జోరందుకుంటుంది. భా రతీయ జనతా పార్టీ (బిజెపి) అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టా నం ముందే ప్రకటించి నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఆలస్యంగా అభ్య ర్థులను ప్రకటించి రంగంలోకి దింపింది. అయినప్పటికీ నా మినేషన్ల ఘట్టం ముగిసి పోవ డం వల్ల అభ్యర్థులు ప్రచారం లో మునిగి తేలీ యాడుతు న్నారు. తమదైన రీతిలో దూ సుకుపోతున్నారు. అదిలాబా ద్, కరీంనగర్, మెదక్, నిజామా బాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థా నం కోసం హోరా హోరీగా పో రు జరుగుతుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి తనదైన రీతిలో విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పశ్చిమ భాగంలో బిజెపి పార్టీకి నాలుగు ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. ఈ స్థానాల్లో తమ కు మెజారిటీ ఓట్లు వస్తాయని ఆ పార్టీ నేతలు ధీమాతో ఉ న్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, సిర్పూర్, అసెంబ్లీ నియోజక వర్గాల్లో బిజెపి ఎ మ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. అంతేకాకుండా

మిగతా 2 లో..

### విద్యుత్తు, నీటి ఇబ్బందులు లేకుండా
## చర్యలు తీసుకోవాలి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



2

### రైతు భరోసపై
## నీలి నీడలేనా?

- -అధికార అందలం కోసమే అడ్డగోలు హామీలేనా?
- -ఓట్ల కోసమే ఆరాటమా!
- -పథకాలన్నీ హామీలకే పరిమితమా?
అధికారం కోసం ఆరాటమే తప్ప
- -హామీలు అటుకు మీదేనా?
- -బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల జగన్ మోహన్ రెడ్డి

2




# మెప్మా లో...మెక్కుడేనా..?

### -డిఎంసీ మాటే శిరోధార్యం ...
### -మెప్మా డి.ఈ.ఓ అత్యుత్సా హం
### -సంఘాలకు సకాలంలో అంద ని రుణాలు ..
### -కొందరు అర్పిలే ఆమె టార్గె ట్.. ?

•వివరాలు 2లో

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి)**
అదిలాబాద్ పట్టణంలో ని పట్టణ పేదరిక నిర్మూలన పథ కం (సంస్థ) లో యధా రాజా, తథా ప్రజా అనే రాజ్యం కొన సాగుతోంది... డి.ఎం. సీ ఏది చెప్పినా అది చేయడమే కింది స్థాయి సిబ్బంది పని అన్నట్టు తయారైంది. అసలు మున్సిప ల్ వ్యవహారం లో ఆయన పర్యవేక్షణ చేసి సలహాలు సూచనలు ఇవ్వాలి.... అక్క డున్న పట్టణ సమన్వయకర్త కి ఆదేశాలు జారి చేయాలి. కానీ ఆమె మాట వినడని చెప్పి మొత్తం ఆర్థిక వ్యవహారాల్లో ఆమెని పక్కకు పెట్టారన్న అప వాదు ఉంది. గతంలో ఆమె డ బ్బుల విషయం ప్రమేయం ఉం డేది కాదు .. కాబట్టి ఆమెని ఓ వరాల్ గా పక్కన బెట్టి ఇద్దరు ఆపరేటర్ లను మరో ఇద్దరు సీ.ఓ. లను కలెక్షన్ కింగ్ లా త యారు చేశారని కొందరు ఆర్పీ లు వాపోతున్నారు.. లాగిన్ ఉన్నది టీ.ఎం. సీ దీ. అయినా ఆమె రోల్ జీరో ఇక ఇబ్బంది పెట్టే ఆర్పీ లని ప్రోత్సహించ వద్దని జనంలో వారి పరువు తీయాలన్న టార్గెట్ తో ఎంసీపి లు చేసేందుకు అర్పి లని ఇ బ్బంది పెట్టడం సహజమేనని అందరికీ తెలిసిన నగ్న సత్య మే.. ఇలా అవినీతి అధికారి ప్రోత్సహిస్తే కింది స్థాయి సిబ్బం దిని ఇబ్బంది పెట్టడం లో సిద్ధ హస్తులు ఆ బ్యాచ్.. ఇకనైనా జిల్లా అధికారులు కల్పించు కొని ఈ కిరాతక, అవినీతి ఆప రేటర్ ల నుండి కాపాడాలని

MEPMA (TS)
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ
తెలంగాణ

మిగతా 2 లో..

# ఆదిలాబాద్ జిల్లాలో హోరా హోరీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఈ నా లుగు అసెంబ్లీ నియోజక వర్గా లు కూడా ఆదిలాబాద్ పార్ల మెంటు పరిధిలో ఉండడం వ ల్ల పార్లమెంట్ సభ్యుడు కూడా బిజెపికి చెందిన వారు ఉండ డంవల్ల ఆ పార్టీ మరింత ధీ మాతో ముందుకు దూసుకు పోతుంది. పశ్చిమ జిల్లాలో ఒ కే ఒక స్థానానికి పరిమిత మైన కాంగ్రెస్ పార్టీ సైతం తమ దైన రీతిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి తనదైన రీతి లో ఎన్నికల ప్రచారం నిర్వహి స్తున్నారు. పట్ట భద్రులను ఆక ట్టు కునే విధంగా విస్తృత కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. తూర్పు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేలు నలుగురు ఉండ డం వల్ల ఆప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు తప్పకుం డా వస్తాయన్న ధీమాతో ఉన్న ప్పటికీ పశ్చిమ జిల్లాలో కూడా ఒకే ఒక ఎమ్మెల్యే ఉన్నప్పటికీ బాధ్యత పూర్తిగా అసెంబ్లీ ని యోజకవర్గాల ఇన్చార్జిలపై నెట్టివేయడంతో నియోజకవర్గ ఇన్చార్జీలు తమదైన రీతిలో ఒక పట్టుదలతో ముందుకు దూ సుకెళ్తున్నారు. తూర్పు జి ల్లాలో బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గంలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అభ్యర్థి గెలుపు లక్ష్యం గా పట్ట భద్రులను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలి పించాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఇటీవల ఆదిలాబాద్ లో నిర్వహించిన ఆత్మీయ స న్మా న సభకు పెద్ద ఎత్తున పట్టభ ద్రులు హాజరయ్యారు. ఈ స మావేశానికి ఇన్చార్జి మంత్రి సీ తక్కతో పాటు ఖానాపూర్ ఎ మ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్, తో పాటు ఇటీవలే బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ మంత్రులు పాల్గొ న్నారు. అసెంబ్లీ నియోజకవర్గా ల ఇన్చార్జీలు తూర్పు ప్రాంతం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తూర్పు ప్రాంతంలో తప్పకుండా మెజా ర్టీ ఓట్లు సాధిస్తాం అన్న నమ్మ కంతో ఆ పార్టీ నేతలు ఉన్నా రు. అయితే పశ్చిమంలో కూ డా పట్టు బిగించాలన్న పట్టుద లతో ఉత్సాహంగా ముందుకు దూసుకుపోతున్నారు. ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఒక సవాల్ గా స్వీకరించి పశ్చిమ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఓటర్లందరిని ప్రస న్నం చేసుకుంటూ తమదైన రీతిలో ప్రచారం నిర్వహిస్తు న్నారు. నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగాగా కాంగ్రెస్ పార్టీ నా యకులు ముందుకు దూసుకు పోతున్నారు. ఆదిలాబాద్ అ సెంబ్లీ నియోజకవర్గంలో కంది శ్రీనివా సరెడ్డి నేతృత్వంలో ప్ర చారం విస్తృతంగా కొనసాగు తుండగా బోథ్ అసెంబ్లీ నియో జకవర్గం లో ఆడే గజేందర్ తనదైన రీతిలో విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో పాటుగా ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ తప్పకుండా పట్టభద్రుల ఓట్లు సాధించాలన్న పట్టుదలతో నియోజకవర్గం నుంచి మెజారి టీ ఓట్లు ఇవ్వాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ని ర్మల్ లో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు నియోజక వర్గానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తూనే పట్టభద్రులం దరినీ ఏకం చేస్తూ గెలుపే ల క్ష్యంగా దూసుకుపోతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి బిజెపి, కాం గ్రెస్ మధ్య పోటా పోటీగా ప్రచారం కొనసాగుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా కాంగ్రెస్ పార్టీ వైపు పట్టభద్రులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ పార్టీ ఈసారి ఎమ్మె ల్సీ అభ్యర్థిని రంగంలోకి దించ కపోవడంతో ఆ పార్టీ నాయకు ల మద్దతు కూడా కూడగట్టుకుంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగడం వల్ల అభివృద్ధి ఇక కాంగ్రెస్ తో నే సాధ్యమని భావించి ఆ పార్టీ నేతలు తమదైన రీతిలో హామీ ల వర్షం గుప్పిస్తూ ఓటర్ల ను ఆకట్టు కుంటున్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి )

వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి త్రాగునీరు, విద్యుత్ వినియోగం, రైతు భరోసా, ఆహార భద్రత కార్డుల పరిశీలన, రబీ సీజన్ సాగు నీరు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రానున్న వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికీ నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు.

కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను కలెక్టర్ సిఎస్ కు వివరించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్బిఎస్కే బృందాల ద్వారా ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక ఆహారం మందులు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వసతి గృహ విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలుపరుస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను ఈ సందర్భంగా సిఎస్ అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఇరిగేషన్ ఎస్ఈ రవీందర్, డిపివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 24 న ఆదిలాబాద్ లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు

### ప్రతీ ఒక్కరూ పాల్గొని ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి)**

ఈ నెల 24 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అధికారికంగా బంజారాల ఆరాధ్య దైవం అ యిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చే యాలని సంబందిత అదికారు లను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఈ నెల 24 న పట్టణంలోని రామ్ లీలా మైదాన్ లో నిర్వహించనున్న ఈ జ యంతి వేడుకలకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్ని కల కోడ్ నియమ నిబంధనల ననుసరించి ఉత్సవాలను జర పాలని ఆన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారు లతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తాతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ సంబంధిత అధికారు లు ఆర్టీసీ ద్వారా బస్ సౌకర్యం కల్పించాలని, విద్యుత్ శాఖ ద్వారా నిరంతర కరెంట్ సర ఫరా చేయాలని, మున్సిపల్, రెండు రోజుల ముందు నుండే శానిటేషన్ చేయాలనీ పంచా యితి శాఖ ద్వారా ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, మిషిన్ భగీరథ త్రాగునీరు సౌకర్యం, వైద్య శాఖ ద్వారా మెడికల్ క్యాంప్ ఏర్పాటు, పోలీస్ శాఖ ద్వారా బారికేడింగ్స్, పోలీస్ బందోబస్తు, పార్కింగ్ ప్లేస్ త దితర ఏర్పాట్లు చేయాలని, 24 వ తేదీన నిర్వహించనున్న సంత్ సేవలాల్ జయంతి ఉ త్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, బంజారా ఉత్సవ కమిటీ చైర్మె న్ భీమ్ రావ్, ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.



# రైతు భరోసా పై నీలి నీడలేనా?

బోథ్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఓట్ల కోసమే అధికారంలోకి రావడం కోసమే అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను నట్టేట ముంచిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ

రైతు భరోసా పథకానికి రామ్ రామ్ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఒక గుంట నుంచి రెండు ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులు పడకపోవడంతో ఆవేదన చెందుతున్న అన్నదాతలు అని తెలిపారు. కర్షకులుఈ విషయంపై రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే కొన్ని సర్వే నంబర్లు పాలటేషన్ బైలు గా వచ్చిన భూమి పట్టాకు ఎక్కువగా ఉండి మోకా పైన తక్కువగా ఉన్న సర్వే నంబర్లను బ్లాక్ లో పెట్టామని వివరణ ఇస్తున్న అధికారులు. చెత్త చేతగాని ప్రభుత్వం ముఖ్యమంత్రి అసమర్థులైన మంత్రివర్గం తీరుతో అసహనానికి గురవుతున్న అన్నదాతలు అని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా రైతుల నోట్లో మట్టి కొట్టడమేనా? రైతు భరోసా పేరుతో హడావిడిగా చేసినటువంటి భూ సర్వేలో వివరాలు తెలియలేదా ఇన్ని రోజులు చేసింది ఏమీ లేదని మభ్యపెట్టడమేనని విమర్శించారు . ఇంకా కాలయాపన నేనా? అర్హులైన రైతులను గుర్తించిన తీరు ఇదేనా? సాగులో ఉన్నటువంటి అసలు రైతుల పట్ల అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు పుట్టగతులుండాయని తెలిపారు. అలాగే పార్టీకి రాబోయే స్థానిక ఎలక్షన్లో బుద్ధి చెప్పడం కాయమని పేర్కొన్నారు.

# మెప్మా లో...మెక్కుడేనా..?

కొందరు ఆర్పీ లు కోరుతున్నా రు.. కలెక్షన్ బ్యాచ్ కి కింగ్ గా వ్యవహరించే డి.ఎం. సీ పై త గు చర్యలు తీసుకొని అదిలా బాద్ మహిళా సంఘాలను కాపాడాలని కోరుతున్నారు..

**ఆమె మౌనం వెనుక అసలు కథ ఏంటి. ..?**

గతంలో టీఎంసీ గా విధులు నిర్వహించిన ఆమె ఇప్పుడెం దుకు సైలెంట్ అ-య్యారు..? ఆమె బాధ్యతలు నెరవేర్చడం లేదా? నాకేందుకని వదిలేశా రా..? లేకపోతె టీం ఐక్యత ముందు ఒడి పోయారా అనేది అర్థం కానీ ప్రశ్న.. మొదట్లో అన్ని బాధ్యతలు నిర్వర్తించిన ఆమెకి ఆదిలోనే హంసపాదు అన్నట్టు గా డి.ఎం. సీ సఖ్యత గా లేకపోవడం, ఒకటైతే కలె క్షన్ బ్యాచ్ ఒకటి తయారై ఆ మెని నిర్లక్ష్యం చేశారునేది కూ డా ఒక అపవాదు ఉంది. ఇక కలెక్షన్ బ్యాచ్ స్ట్రాంగ్ గా త యారు కావడంతో ఈమె ని ర్వీర్యం అయ్యారని,అన్నింటికీ ఆయనే ఉంటే తానెందుకు అన్న అసహనం తో పక్కకు వె ళ్ళారన్న టాక్ కూడా ఉంది.. ఏది ఏమైనా దుష్టులంతా ఒక టైతే మంచివారికి స్థానం లేదని నిరూపించారు అదిలాబాద్ బ్యాడ్ బ్యాచ్.....

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి భాగ్యరెడ్డి వర్మ

వాంకిడి, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి అణగారిన వర్గాలకు ఆత్మస్థైర్యం నింపడానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అనేక సంఘ సేవ కార్యక్రమాలను నిర్వహించిన అణగారి నా వర్గాల ఆశజ్యోతి భాగ్యరెడ్డి వర్మ అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్ అన్నారు మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధ విహార్లో నిర్వహించిన భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాలి. హైదరాబాద్ కేంద్రంగా కుల నిర్మూలన కార్యక్రమాలను నిర్వహిస్తూ కనగారిన ప్రజలల్లో ధైర్యాన్ని నింపారని, కుల వివక్షను దృష్టిలో పెట్టుకొని 1915లో బుద్ధ పూర్ణిమ రోజు బౌద్ధమతం స్వీకరించాలని ఆయన అన్నారు. 22 మే 1888 న జన్మించిన అతను 18 ఫిబ్రవరి 1939 లో కేవల 51 సంవత్సరాలకే క్షయ వ్యాధితో మరణించాడని,అతని సేవలను గుర్తించిన ప్రభుత్వం పాఠ్యా పుస్తకాల్లో చేర్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్ కొబ్రాగడే, మనోజ్ ఉప్రే,యేష్పాల్ ఉప్రే, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,కిరణ్,రాంటెకె శ్రీధర్, పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ పరమహంస స్మరణలో సాయి భోజన్

### గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి)**

భక్తి మార్గాన్ని చూపించి, జీవన సత్యాన్ని బోధించి, మానవ జీవన పరమార్థాన్ని సాధించిన శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శప్రాయుడు.. రామకృష్ణ పరమహంస

ప్రపంచ మానవాళికి ఆధ్యాత్మికతను బోధించిన, మానవత్వాన్ని అలవర్చిన శ్రీ రామకృష్ణ పరమహంస సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడని బయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. ఇలాంటి మహనీయుల ఆలోచన విధానాలను మనమంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మహనీయుని పేరిట అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.

అన్నదానం చేద్దాం.. కలిసిరండి



ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు ,జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, ఆర్.ఎం.పి డాక్టర్ పేరం రమేష్ పోతరాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, ఎస్ డి జిలాని, కాడపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# నేరల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున సర్కిల్ పరిధిలోని మాదారం టౌన్షిప్ లో రామగుండం కమిషనర్ శ్రీ వి శ్రీనివాసరావు (ఐపీఎస్) ఐజి , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 50ద్విచక్ర వాహనాలను, 10 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు సి. ఐ తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు. మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు..వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్



100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సి ఐ తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పొక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ , మాదారం ఎస్సై సౌజన్య, పోలీస్ సిబ్బంది , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత మరియు శ్రీ నిధి డిపాజిట్ పథకము పై అవగాహన

**జైనూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రంలోని గూడామామిడా గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో సహకార బ్యాంకు వారి ఆధ్వర్యములో మంగళవారం రోజున గూడమామడ గ్రామపంచాయతీలో నాబార్డ్ ఎఫ్ ఎల్ సి లోక రాంరెడ్డి మాట్లాడుతూప్రతి ఒక్కరికి బ్యాంకులో పొదుపు ఖాతా ఉండవలెను అన్నారు మరియు శ్రీ నిధి డిపాజిట్ పథకము 400 లరోజులకు అన్ని బ్యాంకులకంటే అధిక వడ్డీ 8.50 శాతము మరియు సీనియర్ సిటిజన్స్ 9 శాతము వడ్డీ కలదు సూచించారు అనంతరం డిపాజిట్ను ఖాతాదరులు సద్వినియోగము చేయాలని అన్నారు అనంతరం పిఎం భీమా పథకాలపై అవగాహనా కల్పించినారు మరియు

సైబర్ నే రాల పై తీసుకోవలసిన జగ్రతాలను సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్రా కేశవరావు పాక్స్ సెక్రటరి ప్రకాష్ మరియు రైతులు పాల్గొన్నారు



## ఛత్రపతి శివాజీ జయంతి శోభయాత్రను విజయవంతం చేయండి....

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి)**

చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9:45 నిమిషములకు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా తాండూర్ బస్టాండ్ ఏరియాలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీతో శోభయాత్ర నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దలు యువకులు హిందూసోదరులు బంధు మిత్రులందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఛత్రపతి శివాజీ తాండూరు మండల ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో క్యాతనపల్లి గ్రామపంచాయతీ మొట్టమొదటి ఏకగ్రీవ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 38వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం వారి మనవడు బద్రి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ గద్దె రాజు చేతుల మీదుగా విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాతనపల్లి గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు మొట్టమొదటి ఏక గ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 1958 నుండి 1971 వరకు 13 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించారని వారి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థినుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గవర్నమెంట్ స్కూలులో చదువుకుంటున్న పిల్లలందరికి ప్యాడ్లు, పెన్నులు అందజేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని దృఢ సంకల్పం, పట్టుదలతో విజయతీరాలను చేరేవరకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థినిలు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పరీక్షలలో 10/10 జిపి మార్కులుసాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులకు పాఠశాలకుతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అమరవాది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ప్రయివేట్ వ్యక్తుల పరికరాల దానం

### – దాతలకు ప్రజల జేజేలు, ప్రభుత్వంపై విమర్శలు

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18(చెన్నూరు)

చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరతతో చలించిన జీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గర్రెపల్లి వెంకట నర్సయ్య స్థానిక బీజేపీ నాయకులు జాడి తిరుపతి, మాజీ కౌన్సిలర్లు శాంతారాణి, కమ్మల శ్రీనివాస్, బత్తుల సమ్మయ్యతో కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్ సత్యనారాయణకు 39వేల రూపాయల విలువ గల అనలాగ్ కాటరీ సర్జికల్ ఎలక్ట్రికల్ మిషన్ అందజేశారు. పేరుకే పెద్దాసుపత్రి అయినప్పటికీ కనీస వసతులు, వైద్య పరికరాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. నాలుగు మండలాల ప్రజలకు అందుబాటులో ఏకైక పెద్దాసుపత్రిగా చెన్నూరు ఆసుపత్రికి పేరున్నప్పటికీ, వైద్యులు, వసతులు, వైద్య పరికరాలు అందుబాటులో లేక మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సిన దుస్థితి నెలకొంటుందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలు చలించి ప్రజల అవసరార్థం వైద్య పరికరాలు అందిస్తుంటే, ప్రభుత్వ అధికారుల్లో స్థానిక ఎమ్మెల్యేకి చలనం కరువైందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వసతులు, కావాల్సిన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



## ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించిన ఎంపీడీఓ రమేష్



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి)**

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయితీలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వారి అభివృద్ధి కొరకు వారికి ఉపాధి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉపాధి హామీ పథకాన్ని అర్హత గల గ్రామస్థులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి ఇందనపల్లి బుచ్చన్న మరియు సాంకేతిక సహాయకులు షోయబ్ పంచాయితీ కార్యదర్శి సలీం క్షేత్ర సహాయకుడు పోశెట్టి మరియు గ్రామ కూలీలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక ధృవత్వాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. మాదారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు పోలీస్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.




# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**

విద్యార్థినిలు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ అన్నారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నతమైన విద్యను అభ్యసించి గొప్ప హోదాలో ఉండేలా లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి చదివి అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని అన్నారు. విద్యార్థినిలు విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తమకు భద్రత విషయంలో ఎలాంటి అనుమానాలు వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వినూత పద్ధతిలో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని, వారి ఉచ్చులో పడి చాలామంది డబ్బులు పోగొట్టుకుంటున్నారని,లోన్ యాప్ వంటివి నమ్మి డబ్బు అప్పుగా తీసుకొని వారి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్




చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ సురేష్, స్వాతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సాగు-త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు

**–రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**మంచిర్యాల ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

రానున్న వేసవికాలంలో సాగునీటికి, త్రాగునీటికి ఎలాంటి సమస్య లేకుండా ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసివీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్సరఫరా, రైతు భరోసా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యాప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడంతోపాటు రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు ప్రణాళికలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణరంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా

అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులలో అర్హులైనవారందరికీ రేషన్కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎం.ఎల్.సి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిఅమలులో ఉన్న జిల్లాలను మినహాయించి మిగతా జిల్లాలో అర్హులైన లబ్దిదారులు రేషన్ కార్డులు అందించాలని తెలిపారు.ప్రభుత్వ, గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దినపత్రికలు, సోషల్ మీడియాలలో వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారులసమన్వయంతో



స్పందించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు

నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణరూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు భరోసా పథకంక్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డులకొరకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళికిలోబడి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులుశ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**

జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకుఅధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గలసమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోమార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్పరీక్షలు ఉదయం 9.30 గం?ల నుండి 11 గం॥ల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండిమధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలనుఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులుపరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షసమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష

కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగాటి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులుపర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని,ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా

మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలనితెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు



విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.